
తెలుగు దిన పత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
ఖమ్మం
మంగళవారం 14-5-2024 | పేజీలు : 6







# పోలింగ్ ప్రశాంతం

## మండలంలో 82% పోలింగ్ నమోదు

**ముదిగొండ మే 13(ప్రజా జ్యోతీ) :** మండలంలో వివిధ గ్రామాల్లో పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాంతంగా ముగిసింది. 48,212 మంది ఓటర్లు ఉండగా,సుమారు 39 వేల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.మండలంలో 82% పోలింగ్ నమోదయింది.పోలింగ్ కేంద్రాలను తాసిల్దార్ వై రామారావు,ఎంపిడిఓ శ్రీధరస్వామి ఎస్సై జి నరేష్ సందర్శించి పరిశీలించారు. ఇలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలింగ్ ప్రశాంతంగా ముగియటంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.ముదిగొండ పంచాయతీ శివారి గ్రామం రాఘవాపురంలో అత్యధికంగా 88% పోలింగ్ కాగా, పమ్మి గ్రామంలో 85% పోలింగ్ మరియు కమలాపురంలో80.38% పోలింగ్ నమోదు అయింది.




## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు

2 లో

- నేను అత్యధిక మెజార్టీతో గెలవబోతున్నా
- ఓటర్లు నా పక్షానే నిలిచారు
- నేను చేసిన అభివృద్ధే నన్ను గెలిపిస్తుంది
- నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు
- బీఆర్ ఎస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు

**ఖమ్మం ప్రతినిధి మే 13 ప్రజాజ్యోతి:** ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా బి ఆర్ ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరావు నియోజకవర్గ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటర్లను కలిసి పోలింగ్ సరళిని పరిశీ లించారు . ఈ సందర్భంగా ఓటర్లు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను



2 లో

## ఓటరు మహాశయులకు, బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపిన: తాండ్ర వినోద్ రావు



# పోలింగ్ కేంద్రాలను సందర్శించిన బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు





వెంటనే ఫోన్‌లో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించారు.వైరా మండలం తాటిపూడి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి నప్పుడు గదిలో ఒక ట్యూబ్ లైట్ మాత్రమే ఉండడం వల్ల సరిగా కనిపించడం లేదని ఓటర్లు సమస్యను నామ దృష్టికి తీసుకురాగా నామ సత్వరమే స్పందించి కలెక్టర్ కి ఫోన్ చేసి సమస్యను వివరించి, పరిష్కరించారు. ఖమ్మం కవిత పేజీ కాలేజీ పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించు కున్న నామ నాగేశ్వరరావు తర్వాత పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ జరుగుతున్న తీరును ఎప్పటికప్పుడు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఖమ్మం కవిత పిజి కాలేజ్ పోలింగ్ కేంద్రంతో పాటు ఎస్ఆర్‌బిజిఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ పోలింగ్ కేంద్రంతో పాటు తనికెళ్ళ, కొణిజర్ల, వైరా, సోమవరం,రెబ్బవరం, తాటిపూడి, తల్లాడ, అన్నారుగూడెం ,బోనకల్ మండలం రావినూతల, ముష్టికుంట్ల, చింతకాని మండలం నాగులవంచ తదితర పోలింగ్ కేంద్రాలను నామ నాగేశ్వరరావు సందర్శించి పోలింగ్ జరుగుతున్న తీరుతెన్నులను పరిశీలించారు .పోలింగ్ శాతాన్ని అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు .

**నేనే గెలుస్తున్నా**

ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ పోలింగ్ జరిగిన తీరును బట్టి ఓటర్లు బీఆర్ఎస్ పక్షానే నిలిచారని అన్నారు. తాను అత్యధిక మెజార్టీతో గెలవబోతున్నట్లు నామ స్పష్టంచేశారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి ఓటర్ల మనోభావాలు తెలుసుకున్నానని, ఓటర్లు బీఆర్ఎస్ పార్టీ పక్షానే నిలిచి కెసిఆర్ కు అండగా ఉన్నట్లు తెలుస్తోందని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో



తాను అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయమని ఆయన ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు .తాను చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ,సంక్షేమ కార్యక్రమాలు ,పని చేసిన తీరు ,రైతు బిడ్డ గా తనను జిల్లా ఓటర్లు ఆదరించారని భావిస్తున్నానని చెప్పారు. కెసిఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ,సంక్షేమ ఫలాలు అనుభవించిన ఖమ్మం జిల్లా ఓటర్లు తనకు ఓటు వేసి కేసీఆర్ కు అండగా నిలిచారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు .తాను రెండు సార్లు గెలిచి పార్లమెంట్ కు వెళ్లి ఎంపీగా ఎంతో అభివృద్ధి చేశానని, జిల్లా సమస్యలు, రాష్ట్ర ప్రయోజనాల పైన కేంద్రాన్ని ప్రశ్నించి అనేక సమస్యలను పరిష్కరించానని చెప్పారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు ,పెండింగ్ ప్రాజెక్టులు , రైల్వే ప్రాజెక్టులు, విభజన సమస్యల పైన గళమెత్తి రాష్ట్ర ప్రయోజనాలను కాపాడానని చెప్పారు ఈ జిల్లా రైతు బిడ్డ నైన తాను నిత్యం జిల్లా ప్రజలతో ఉంటూ వారికి అండగా ఉండి వారితో మమేకమై ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకొని అండగా ఉన్నానని చెప్పారు. గత ఎన్నికల్లో మోసపూరిత హామీలతో ప్రజల వంచించిన కాంగ్రెస్ పార్లమెంటు ఎన్నికల్లో ఘోర పరాజయం చవి చూడటం ఖాయమని తేలిపోయిందని నామ స్పష్టం చేశారు .తనకు ఓటు వేసిన ఖమ్మం జిల్లా ఓటర్ల అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు నామ పేర్కొన్నారు .అలాగే తన విజయం కోసం మొదటి నుంచి చివరి వరకు రేయింబవళ్లు తనకు అండగా నిలిచి క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై పని చేసిన జిల్లా, మండల , గ్రామ, బూత్ స్థాయి నాయకులకు, కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు, ధన్యవాదాలుతెలియజేస్తున్నానని నామ పేర్కొన్నారు.

**౧-ఖమ్మం కవిత పేజీ కాలేజ్ పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్న నామ నాగేశ్వరరావు , వారి కుటుంబ సభ్యులు**

ఖమ్మం నగరం లోని ఎన్ ఎస్ టీ రోడ్డు లో ఉన్న కవిత పీజీ కళాశాల లోని పోలింగ్ బూత్ లో బీ.ఆర్.యస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు - చిన్నమ్మ దంపతులుతో పాటు వారి కుటుంబ సభ్యులు నామ సీతయ్య, నామ రామారావు, నామ కృష్ణయ్య, నామ పృధ్వి తేజ, నామ భవ్య తేజ దంపతులు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# ఓటరు మహాశయులకు, బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపిన: తాండ్ర వినోద్ రావు

**ఖమ్మం ప్రతినిధి మే 13 ప్రజా జ్యోతి:** భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు, వారి కుటుంబ సభ్యులతో కలిసి స్వగ్రామమైన కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ముల్లలపల్లి మండలం తిమ్మంపేట గ్రామంలో బూత్ నంబర్ 15లో ఓటును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వినోద రావు మాట్లాడుతూ...కొద్దిసేపటి కిందట ముగిసిన పోలింగ్ లో ఓటు హక్కు వినియోగించుకుని భారతీయ జనతా పార్టీని నిండు మనసుతో దీవించిన ఓటరు మహాశయులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. మీకు దేశం మీద ఉన్న భక్తి, మోడీ మీద ఉన్న ప్రేమ నన్ను మంచి మెజారిటీతో గెలిపించి పార్లమెంటుకు పంపుతాయన్న నమ్మకం నాకుంది. ఈ గడ్డ బిడ్డగా మీకు సేవ చేసుకునే అవకాశం లభించడం గొప్ప అదృష్టంగా భావిస్తాను అన్నారు. మీ ప్రేమ, అభిమానం ఎన్నటికీ మరువలేనివి. ప్రచార పర్వంలో నాకు వెన్నంటి ఉన్న నాయకులకు, నాతో కదం కలిపిన కార్యకర్తలకు, కళా బృందాలకు, సాంకేతిక సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు. మండే ఎండలో మీరంతా నా వెన్నంటి ఉండడం నాకు ఎంతో బలాన్ని ఇచ్చిందని. అద్భుతమైన కవరేజ్ తో నన్ను ప్రజల దగ్గరకు చేర్చడంలో కీలక పాత్ర పోషించిన ప్రింట్, టెలివిజన్ జర్నలిస్టులకు, యూ ట్యూబ్ ఛానళ్ళకు, ఈ - న్యూస్ ధన్యవాదాలు తెలియజేశారు. ప్రచార పర్వంలో అనుమతుల విషయంలో మాకు సహకరించిన రిటర్నింగ్ అధికారికి, ఎలక్షన్ కమిషన్ బృందానికి ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రజాతరణతో కాంగ్రెస్కు భారీ మెజారిటీ.

**ఎమ్మెల్యే రాందాస్ నాయక్.**



**కారేపల్లి, మే13, ప్రజా జ్యోతి:** సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో సింగరేణి మండలం తో పాటు వైరా నియోజకవర్గ పరిధిలో ప్రజాధరణతో కాంగ్రెస్ పార్టీని ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించనున్నట్లు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్, వైరా శాసనసభ్యులు మాలోతు రామదాసు నాయక్‌లు అన్నారు.సింగరేణి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలతో ఓటింగ్ సరళి పై సోమవారం సాయంత్రం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలవేరకు అన్ని పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో గ్రామాల వారీగా కార్యకర్తలు, నేతలు చేసిన కృషి ఫలితంగా వైరా నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి భారీ మెజారిటీ రానున్నదని తెలిపారు. సింగరేణి మండల ఓటర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, బానోతు రామ్మూర్తి నాయక్, కారేపల్లి సంత చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, జిల్లా వాణిజ్య విభాగపు ఉపాధ్యక్షులు సురేంద్ర మనియార్, వీర ప్రతాప్ టోనీ, కాంగ్రెస్ కిసాన్ మండల అధ్యక్షుడు కడియాల సుధాకర్, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ప్రశాంతంగా ముగిసిన పార్లమెంటు ఎన్నికలు

**ఎర్రుపాలెం, మే 13, ప్రజాజ్యోతి :** మండలంలో ఖమ్మం పార్లమెంటు స్థానానికి జరిగిన పోలింగ్ నేపథ్యంలో అన్ని గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ముగిసింది. ప్రతి గ్రామంలో ఉదయం ఏడు గంటల నుండి ఓటర్లు క్యూ లైన్ లలో నిలుచొని తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. నర్సింహాపురం గ్రామంలో మొదట ఈవీఎం మిషన్ ఓ 45 నిమిషాలు సతాయించడంతో అధికారులు ఆ సమస్యను పరిష్కరించారు. మండలంలో మొత్తం ఓట్లు 39978 ఓటర్ల ఉండగా 32,498 ఓట్లు పోలైనట్లు 81.18% ఓటింగ్ నమోదయిందని తాసిల్దార్ మన్నే ఉషా శారద తెలిపారు. మండలంలో జరుగుతున్న పోలింగ్ సరళని ఎంపీడీవో సురేందర్ స్వయంగా పరిశీలించారు. పోలింగ్ ప్రశాంతంగా జరిగే విధంగా పోలింగ్ అధికారులకు పార్టీ నాయకులు, ఏజెంట్లు, ఓటర్లు సహకరించాలని అన్నారు. ఐకెపి సిబ్బంది, ఏపిఎం వెంకటేశ్వర్లు వికలాంగులను, వృద్ధులను వీల్ చైర్ లో తీసుకొచ్చి ఓట్లు వేయించారు.



## పోలింగ్ కేంద్రాల సరళిని పరిశీలించిన కాంగ్రెస్ పార్లమెంటు అభ్యర్థి రామ సహాయం రఘు రామిరెడ్డి...



**సత్తుపల్లి మే 13 ప్రజా జ్యోతి,ఆర్. సి:** పార్లమెంట్ ఎలక్షన్ లో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థి అయిన రామ సహాయం రఘురామిరెడ్డి సోమ వారం సత్తుపల్లి పట్టణంలో ఎన్నికల సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ మంచిగా జరుగుతుంది ఎక్కువ అవకాశాలు కాంగ్రెస్ పార్టీకి ఉన్నాయి అని ఆనందం వ్యక్తం చేశారు. ఆయన వెంట నియోజకవర్గ పార్లమెంట్ కోఆర్డినేటర్ చల్లగుండ్ల నరసింహారావు తోట సుజల కమల్ భాష గ్రాండ్ మౌలాలి మందపాటి రవీందర్ రెడ్డి గోపాల్ రావు సాలి పవన్ టోపీ శ్రీను గోలి శ్రీనివాస్ రెడ్డి ఐ శ్రీను తదితరులున్నారు.

## వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఆర్టీసీ, ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ







**కల్లూరు మే 13(ప్రజా జ్యోతి):** రఘునాథ గూడెం గ్రామానికి చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్, పాత్రికేయులుగా పని చేస్తున్న జానపాటి.రోజ్ వేణు-సావిత్రిల వివాహ వార్షికోత్సవం సందర్భంగా వారి కుమార్తెలు (సుష్మ, ఎంబిబిఎస్ మొదటి, ద్వితీయ సంవత్సరంలలో ఫస్ట్ క్లాస్ ఉత్తీర్ణులు, దీప్తి,ఎం కామ్)ల సౌజన్యంతో సోమవారం కల్లూరు బస్టాండులో ప్రయాణికులకు,ఆర్టీసీ సిబ్బందికి ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. 60 రోజులు మజ్జిగ పంపిణీ కార్యక్రమం లో భాగంగా 42వ రోజు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయడం పట్ల ప్రయాణికులు,టీం సత్తుపల్లి తరపున కల్లూరు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరుల తరపున రోజ్ వేణు -సావిత్రి దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇలాంటి పెళ్లి రోజు వేడుకలు మరెన్నో ఆనందంగా సంతోషకరంగా జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ వారి కుమార్తెలు సుష్మ, దీప్తిలు మరెన్నో ఉన్నత చదువులు చదివి ఉన్నతమైన స్థానంలో ఉంటూ మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని, వారికి వారి కుటుంబ సభ్యులకు అభినందనలు, ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఆనందరావు, నాగరాజు, ఆదూరి ప్రభాకర్,జానపాటి శృతి కీర్తి జస్వంత్ నల్లగట్ల అన్విక్, ప్రయాణికులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మా రైళ్లను మాకు నడపండి.

**మహాత్మ గాంధీ విగ్రహం వద్ద వినూత్న నిరసన.**



**కారేపల్లి, మే 13, ప్రజా జ్యోతి:** డోర్నకల్ జంక్షన్ నుండి భద్రాచలం రోడ్డు రైల్వే లైనులో కరోనాకు ముందు నడిచిన అన్ని రైళ్లను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త ఇందుర్తి సురేందర్ రెడ్డి సోమవారం కారేపల్లి లోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద రైల్వే అధికారులను, ప్రజాప్రతినిదులను అభ్యర్థించారు. కరోనా సమయంలో రద్దు చేసిన రైళ్లన్నింటిని రైల్వే అధికారులు పునరుద్ధరించకపోవడమే గాక, పునరుద్ధరించిన ఒకటి,రెండు రైళ్లకు కూడా కారేపల్లి రైల్వే జంక్షన్ లైన్ లోని అన్ని స్టేషన్లలో హాల్టింగ్ ఇవ్వలేదు. దీనితో రైల్వే లైన్ లోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రైల్వే అధికారులు పట్టించుకోలేదు. ఈ విషయమై అధికారులకు, ఎంపీలకు ఎన్నిసార్లు మొర పెట్టుకున్నా ఫలితం లేకపోవడంతో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మా జంక్షన్-మా మేనిఫెస్టో పేరుతో ఖమ్మం పార్లమెంటు స్థానానికి పోటీ చేసే అన్ని పార్టీల అభ్యర్థులకు సురేందర్ రెడ్డి వినతిపత్రం అందించారు. అంతేకాదు సోమవారం పార్లమెంటు ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా ఈ ఎన్నికలలో గెలిచిన పార్లమెంట్ అభ్యర్థి రైళ్ల ను పునరుద్ధరించేందుకు కృషి చేయాలని కోరుతూ కారేపల్లి లోని మహాత్మా గాంధీ విగ్రహం ముందు మా జంక్షన్-మా మేనిఫెస్టో బ్యానర్ పెట్టి మా రైళ్లను మాకు నడిపించాలని, ఈ రైల్వే లైన్ లో నడిచే అన్ని రైళ్ళకు ఈ రైల్వే లైన్ లోని అన్ని స్టేషన్లలో హాల్టింగ్ ఇప్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

# సింగరేణి మండలంలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

- 75 శాతం పైగా పోలింగ్. - ఉదయాన్నే బారులు తీరిన ఓటర్లు.



**కారేపల్లి, మే13, ప్రజా జ్యోతి:** పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా సింగరేణి మండలం లో సుమారు 75 శాతం పైగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సోమవారం మండల వ్యాప్తంగా 41 గ్రామపంచాయతీల్లో 61 పోలింగ్ కేంద్రాల ద్వారా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ ప్రారంభమైన దగ్గర్నుంచి ఉదయం ఏడు గంటల నుంచి 9 గంటల వరకు మందకోడిగా సాగుతూ 15% పోలింగ్ శాతం నమోదు కాగా క్రమేపీ పోలింగ్ శాతం పెరుగుతూ 11 గంటలకు 35% పోలింగ్ నమోదు కాగా మధ్యాహ్నం ఒంటిగంటకు 53.85% సాయంత్రం ఐదు గంటలకు 75 పైగా పోలింగ్ శాతం పెరుగుతూ వచ్చింది ఆదివారం సాయం రాత్రి సమయంలో భారీ వర్షం కురవడంతో పోలింగ్ కేంద్రాల వద్ద బురదమయమై ప్రజలకు కొంత ఇబ్బందులు కలిగాయి. కాగా ఉదయం వేళ వాతావరణం చల్లగా ఉండటంతో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు సుమారు 40% పైగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కారేపల్లి సిఐ, బి. తిరుపతిరెడ్డి, ఎస్సై ఎన్. రాజారాం పోలీస్ సిబ్బంది, కేంద్ర బలగాలు బందోబస్తు నిర్వహించారు. ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో అధికారులు, మండల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

## ఈత సరదా ప్రాణాలు తీసింది.

**బావిలో ఈతకు వెళ్లి యువకుడు మృతి.**



**కారేపల్లి, మే 13, ప్రజా జ్యోతి:** ఈత సరదా ఓ యువకుడి ప్రాణాలు కోల్పోయింది నూతనంగా ఓటు హక్కు వచ్చి వినియోగించుకున్న స్వల్ప వ్యవధిలో సరదాగా ఈతకు వెళ్లిన సంతోష్ చనిపోయిన సంఘటన గిరిజన కుటుంబాల్లో విషాదాన్ని నెలకొల్పింది. వివరాలు ఇలా ఉన్నాయి సింగరేణి మండలం మాదారం గ్రామానికి చెందిన తాటి సంతోష్( 22 )సోమవారం మధ్యాహ్న సమయంలో మాదారం గ్రామ సమీపంలో గల ముక్తి వారి కుంట వద్ద గల బావికి స్నేహితులతో కలిసి ఈతకు వెళ్లాడు భావి పైభాగము నుండి నీళ్లల్లోకి దూకినప్పుడు భావిదరి అంచు తగిలి ప్రమాదం జరిగి నట్లుగా భావిస్తున్నారు. ఆ సమయంలో స్నేహితుడు సంతోష్ ఎంత కు బయటకు రాకపోయేసరికి తోటి మిత్రుడు ఆందోళన చెంది గాలింపు చేపట్టి ఆచూకీ తెలుసుకునేసరికి అప్పటికే మృతి చెందినట్లు తెలిసింది. తాటి కృష్ణ దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు ఈ ఘటనతో కుటుంబంలో విషాదఛాల నెలకొన్నాయి మాదారం గ్రామం మాజీ సర్పంచ్ నరేష్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## కాంగ్రెస్ దే విజయం.

- భారీ మెజారిటీతో గెలవబోతున్న రఘురామరెడ్డి.
- ముత్యాల సురేష్.



**కారేపల్లి , మే13, ప్రజా జ్యోతి:** ఖమ్మం పార్లమెంట్ ఎన్నికలలో మండల ప్రజలు కాంగ్రెస్ను ఆదరించారని పిఎస్ఆర్ యూత్ మండల నాయకులు ముత్యాల సురేష్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని మాదారం గ్రామంలో సురేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ వందరోజుల పాలనను చూసి ప్రజలందరూ కాంగ్రెస్కు ఓటేసేందుకు తహతహలాడారు అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన అభయహస్తం హామీలలో ఇప్పటికే ఐదు హామీలు పూర్తి చేయడంతో రాష్ట్రంలో ప్రజాదరణ పెరిగిందన్నారు. కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ చేపట్టిన జోడో యాత్రతో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ వైపు ప్రజలు చూశారని తెలంగాణ, కర్ణాటక ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్కు అనుకూలంగా వచ్చాయన్నారు. ఖమ్మం పార్లమెంట్లో సైతం రఘురామిరెడ్డి భారీ మెజారిటీతో విజయం సాధించబోతున్నారని అన్నారు.

# మండలంలో పోలింగ్ ప్రశాంతం





**ముదిగొండ మే13(ప్రజా జ్యోతి):** ఖమ్మం పార్లమెంటరీ ఎన్నికల పోలింగ్ మండలంలో సోమవారం ప్రశాంతంగా కొనసాగింది.పోలింగ్ ప్రారంభ దశలో వనంవారికిష్టాపురం ఈవీఎం మొరాయించగా, సరిచేసిన అనంతరం ఓటర్లు ఓట్లు వేశారు. ఉదయం మందకొడిగా కొనసాగిన పోలింగ్ సరళి మధ్యాహ్నము నుండి ఊపు అందుకుంది. ముదిగొండ పోలింగ్ కేంద్రాన్ని ట్రైనీ ఐపీఎస్ అధికారి అవినాష్ కుమార్ సందర్శించి పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. వల్లభి, పెద్దమండవ గ్రామాల్లో సిసిఎస్ ఏసిపి భోజరాజు సందర్శించి పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తును పర్యవేక్షించారు. గోకినేపల్లి పోలింగ్ కేంద్రాన్ని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరుడు ప్రసాద్ రెడ్డి సందర్శించి పరిశీలించారు.బాణాపురం గ్రామంలో 105 సంవత్సరాలు ఉన్న శతాధిక వృద్ధురాలు నాగమ్మ అనే మహిళను,పోలింగ్ కేంద్రానికి తన ఓటు హక్కును వినియోగించుకునేందుకు కుటుంబ సభ్యులు తీసుకురాగా, వీల్‌చైర్‌లో ఓటు వేసేందుకు తీసుకెళ్తుండగా,స్వల్ప గాయాలు కాగా,ఏఎన్ఎంలు ప్రథమ చికిత్స చేశారు. అనంతరం ఆమె ఓటు హక్కును వినియోగించుకుంది.పార్లమెంటు ఎన్నికల పోలింగ్ మండలంలో ఎలాంటి అవాంతరాలు లేకుండా పోలీస్ బందోబస్తు మధ్య ప్రశాంతంగా కొనసాగిందని ఎస్ఐ గజ్జెల నరేష్ తెలిపారు.

# ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

**మే 13( ప్రజా జ్యోతి) :** అభ్యర్థుల విజయాలను కాంక్షిస్తూ సిపిఐ ,కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు మన తెలంగాణ చింతకాని మండలంలో సోమవారం నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి సిపిఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డి విజయం కాంగ్రెస్తో ఆయా పార్టీల నాయకులు ముందస్తుగా శుభాకాంక్షలు తెలిపారు ఎన్నికల నేపథ్యంలో మండలంలో ఎలాంటి ఘర్షణలకు తావు లేకుండా ఎన్నికల రిటర్నింగ్ అధికారి తగిన పోలీస్ పలకాలను ఏర్పాట్లు చేశారు ఎక్కువగా ఘర్షణలకు తావునిచ్చే గ్రామాలలో ఎక్కువ మంది పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేశారు నేరేడు గ్రామంలో ఓటు వినియోగించుకున్న సిపిఐ కాంగ్రెస్ నాయకులు తమ అభ్యర్థి రఘురామిరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఓటు వేసిన గుర్తును చూపిస్తూ అడ్వాన్స్ కంగ్రాచులేషన్స్ చెప్పారు పోలింగ్ కేంద్రాల 100 మీటర్లు 200 మీటర్ల ప్రజల్ని ఉంచి ఓటు వేసే అభ్యర్థులు మాత్రమే పోలింగ్



బూతులు వరకు వెళ్లేందుకు అనుమతులు ఇచ్చారు దీంతో ఎలాంటి గొడవలకు ఘర్షణకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ముగిసేలా ఏర్పాట్లు చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు సిపిఐ మండల సహాయ కార్యదర్శి దూసరి గోపాలరావు మంకెన నాగేశ్వరరావు ఆలస్యం వెంకయ్య నున్న నాగయ్య మందన శ్రీనివాసరావు పెరిక ప్రభాకర్ రావు కాటాల్ల మహేష్ గోగుల ఆది నారాయణ కనకపుడి రాములు కోట నగేష్ తదితరులు పాల్గొన్నారు

## ఓటు హక్కు వినియోగించుకున్న జెడ్పిటిసి మోదుగు సుధీర్ బాబు

**బోనకల్, మే 13,ప్రజాజ్యోతి:** సార్వత్రిక ఎన్నికల సందర్భంగా సోమవారం మండల జెడ్పిటిసి సభ్యులు మోదుగు సుధీర్ బాబు మోటమర్రి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు విచక్షణతో ఆలోచించి అవినీతి రహిత పాలన అందించే వారికీ మీ అమూల్యమైన ఓటు వేయాలని తెలిపారు. భారత దేశ ప్రజా స్వామ్యాన్ని కాపాడుకోవలన్న, అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలన్న, రాబోయే రోజులలో భవిష్యత్ బాగుండాలన్న ప్రజలు, యువకులు, విద్యార్థులు, కార్మికులు, కర్షకులు ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.



## రాహుల్ గాంధీ నాయకత్వంలో ఇండియా కూటమి అధికారం చేపట్టడం ఖాయం: ఎమ్మెల్యే రాందాస్ నాయక్

**వైరా, మే 13 ( ప్రజా జ్యోతి ):** ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రం బాలుర ఉన్నత పాఠశాలలో 201 మోడల్ పోలింగ్ కేంద్రం లో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ దంపతులు మరో పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామదాసు నాయక్ మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ నాయకత్వంలో ఇండియా కూటమి అధికారం చేపట్టడం ఖాయమని అన్నారు. ఖమ్మం ఎంపీగా రామ సహాయం రఘురామిరెడ్డి గెలుపు ఖాయమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారంటీ పథకాలు అమలు జరుగుతున్నాయని అన్నారు. సంక్షేమ పథకాలకు ప్రజలు ఆకర్షితులయ్యారని తెలిపారు.



## ప్రశాంతంగా ముగిసిన పార్లమెంట్ పోలింగ్

**పలువురు తమ ఓటు హక్కులను వినియోగించుకున్న ప్రజాప్రతినిధులు....**

**క్యూ లైన్ లో నిలిచి ఓట్లు వేసిన మహిళలు...**



**సత్తుపల్లి మే 13 ప్రజా జ్యోతి,ఆర్‌సి:** పార్లమెంట్ ఎలక్షన్ లో భాగంగా సోమవారం నియోజకవర్గంలో కల్లూరు తల్లాడ పెనుబల్లి సత్తుపల్లి వేంసూర్ మండలాల్లో 294 పోలింగ్ కేంద్రాలలో ప్రశాంతంగా ఎన్నికలు ముగిశాయి. ప్రజా ప్రతినిధులైన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కుటుంబ సభ్యులతో కలిసి బాలికల ఉన్నత పాఠశాల 193 పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కుటుంబ సభ్యులతో కలిసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సత్తుపల్లి పార్ల మెంట్ నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా వున్న చల్లగుండ్ల నరసిం హారావు ఓటు ప్రాధాన్యతను తెలియజేశారు. అదేవిధంగా కల్లూరు ఏసిపి అని శెట్టి రఘు తన సతీమణి ఉష తో కలిసి బాలికల ఉన్నత పాఠశాలలో తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. ఉదయం 7 గంటలకి ప్రారంభమయిన ఎన్నికలు సాయంత్రం6 గంటల వరకు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం నుంచి ఓటర్లు క్యూ లైన్ లో నిలబడి తమ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. కల్లూరు ఏసిపి అని శెట్టి రఘు ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా 600 కేంద్ర రాష్ట్ర బలగాలతో పటిష్టమైన బందో బస్తు ఏర్పాటు చేయడంతో ఎన్నికల ప్రశాంతంగా ముగిసినాయి.ఉదయం 09.00 గంటలకు 15.61% ,11.00 గంటలకు35.08% మధ్యాహ్నం 01.00 గంటలకు 53.87% సాయంత్రం 03.00గంటలకు67.44 ఎన్నికల ముగిసే సమయానికి 80.34% శాతముతో ఓటింగ్ ప్రశాంతంగా జరిగింది.



సత్తుపల్లి, మార్చి 13:(ప్రజా జ్యోతి) మండల పరిధిలో సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. భారీ బందోబస్తు నడుమ ప్రశాంత వాతావరణంలో మండల ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీనిలో భాగంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు సత్తుపల్లి నియోజకవర్గ పార్లమెంట్ కోఆర్డినేటర్ చలగళ్ళ నరసింహారావు కొత్తూరు గ్రామపంచాయతీలో మొట్టమొదటి ఓటు వేసి తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన తన ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## జిల్లాలో పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం ప్రతినిధి మే13 ప్రజాజ్యోతి:** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో క్రిటికల్ పోలింగ్ స్టేషన్లను పోలీసు కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు. ఖమ్మం రూరల్ డివిజన్ పరిధిలోని యం.వి.పాలెం, తెల్దారుపల్లి, పిండిప్రోలు, కాచిరాజుగూడెం, ఖమ్మం నగరంలోని రమణగుట్ట, ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ కాలేజ్, వైరా ,ఏన్కూరు పోలీస్ స్టేషన్ల పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించిన పోలీస్ కమిషనర్ పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఓటర్లకు కల్పించిన సౌకర్యాలపై పోలింగ్ అధికారులతో మాట్లాడారు. ఏవరికి ఇబ్బందులు లేకుండా వరుస క్రమంలో వెళ్లి ఓటును వినియోగించుకోవాలని ఓటర్లకు సూచించారు. క్రమపద్దతిలో పోలింగ్ బూత్ లోనికి ఓటర్లను అనుమతించాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. అలాగే ఓటు వేసిన వారిని పోలింగ్ కేంద్రాలలో వేచి ఉండకుండా బయటకు పంపించాలన్నారు. అదేవిధంగా పోలింగ్ కేంద్రానికి వంద మీటర్ల దూరంలోనే ఓటింగ్కు వచ్చేవారి వాహనాల పార్కింగ్ చేసుకునేలా, పోలింగ్ స్టేషన్లకు వచ్చిపోయే వారికి అంతరాయం కలగకుండా అన్నిచర్యలు చేపట్టాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. ఎన్నికల మార్గదర్శకాలకు అనుగుణంగా ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా ఎన్నికల బందోబస్తు ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు.

## పోలింగ్ బూత్ లను ను సందర్శించిన పొంగులేటి ప్రసాద్ రెడ్డి, చావా శివరామకృష్ణ



**తిరుమలాయపాలెం, మే 13, ప్రజా జ్యోతి :** సోమవారం పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు చావా శివరామకృష్ణ పాలేరు నియోజకవర్గ లోని తిరుమలాయపాలెం కోక్కిరేని, ఎర్రగడ్డ, గోపాలపురం, తాళ్ళచెరువు నియోజకవర్గంలో ఉన్న అన్ని బూతులకు తిరుగుతూఇప్పటివరకు ఆయన పోలింగ్ పర్సంటేజ్ ను తెలుసుకున్నారు ఈవీఎం మిషన్లోపనితీరుపై అడిగి తెలుసుకున్నారు ఓటువినియోగించు కుంటున్న సభ్యులతో ఆప్యాయంగా పలకరించారు ఈ పర్యటనలో తిరుమలాయపాలెం కాంగ్రెస్ జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జడ్పిటిసి బెల్లం శ్రీనివాస్, మండల యువజన నాయకులు తాటికొండ కిరణ్ కుమార్, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, సిపిఐమండల కార్యదర్శి బత్తుల రాధాకృష్ణ, సిపిఐ మండల సహాయ కార్యదర్శి చీమ రామకృష్ణ, కొక్కిరేణి మాజీ ఉపసర్పంచ్, సిరి గద్దె ఉపేందర్, కొక్కిరేణి ఎంపీటీసీ గుగ్గిళ్ళ అంబేద్కర్, గోళ్ళ లింగయ్య, చింతలపూడి రామారావు, బెల్లం శ్రీధర్, బెల్లం రమేష్, గుండమల్ల మోహన్ రావు, యువసేన సభ్యులు కుమ్మరి కుంట నాగరాజు, పోలెపొంగు నరసింహారావు, నియోజకవర్గ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం, మహబూబాబాద్ ఎంపీ స్థానాలు గెలుస్తున్నాం

- రాజ్యసభ సభ్యులు వద్దిరాజు ధీమా
- కుటుంబ సమేతంగా ఖమ్మంలో
- ఓటు హక్కు వినియోగించుకున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

**ఖమ్మం ప్రతినిధి మే13 ప్రజా జ్యోతి.:** 18వ పార్లమెంటు ఎన్నికల్లో ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంటు స్థానాలకు జరిగిన ఎన్నికలలో ఖమ్మం ఎంపీగా నామ నాగేశ్వరరావు, మహబూబాబాద్ ఎంపీగా మాలోత్ కవిత బీఆర్ఎస్ ఎంపీలుగా విజయం సాధిస్తారని ఎంపీ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ధీమా వ్యక్తం చేశారు. ఖమ్మం ఎన్ ఎస్ టి రోడ్ లోని డా.బీ ఆర్ అంబేద్కర్ కాలేజీ లోని పోలింగ్ బూత్లో కుటుంబ సమేతంగా తమ ఓటు హక్కును వినియో గించుకున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అనంతరం మీడియా తో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఖమ్మం ఉమ్మడి జిల్లాతో పాటు మహబూబాబాద్ పార్లమెంటు స్థానానికి జరిగిన పోలింగ్ సరళిని పరిశీలిస్తే రెండు స్థానాల్లోనూ బీఆర్ఎస్ పార్టీ తప్పకుండా విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సంక్షేమ పాలన అందించిన కేసీఆర్ ను ప్రజలు గుండెల్లో పెట్టుకొని ఎన్నికల్లో టిఆర్ఎస్ కు మద్దతు పలకనున్నారని ఆయన అన్నారు. దేశంలోనే మరే రాష్ట్రంలోనూ



అమలు చేయని సంక్షేమ పథకాలను అందించిన బిఆర్ఎస్ ప్రభుత్వం తప్పకుండా మళ్లీ ప్రజా మద్దతుతో అధికారంలోకి వస్తుందని ఆయన జోస్యం చెప్పారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలో ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు.

# ఓటర్లు బిఆర్ఎస్ పక్షానే నిలిచారు నామ గెలుపు తథ్యం

**ఎమ్మెల్సీ తాత మధుసూదన్**


**తిరుమలాయపాలెం, మే 13, ప్రజా జ్యోతి :** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో తన స్వగ్రామమైన తిరుమలాయపాలెం మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో ఓటు హక్కు వినియో గించు కున్న తాత మధుసూదన్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ జరిగిన తీరును బట్టి ఓటర్లు బీఆర్ఎస్ పక్షానే నిలిచారని అన్నారు. నామ అత్యధిక మెజార్టీతో గెలవబోతున్నట్లు స్పష్టం చేశారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి ఓటర్ల మనోభావాలు తెలుసుకున్నానని, ఓటర్లు బీఆర్ఎస్ పార్టీ పక్షానే నిలిచి కెసిఆర్ కు అండగా ఉన్నట్లు తెలుస్తోందని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో నామ అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయమని ఆయన ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు. గతంలో టిఆర్ఎస్ చేసిన చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలు, పని చేసిన తీరు, రైతు బిడ్డ గా నామను జిల్లా ఓటర్లు ఆదరించారని భావిస్తున్నానని చెప్పారు. కెసిఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అనుభవించిన ఖమ్మం జిల్లా ఓటర్లు టిఆర్ఎస్ కు ఓటు వేసి కేసీఆర్ కు అండగా నిలిచారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నామ నాగేశ్వరరావు రెండు సార్లు గెలిచి పార్లమెంట్కు వెళ్లి ఎంపీగా ఎంతో అభివృద్ధి చేశాడని, జిల్లా సమస్యలు, రాష్ట్ర ప్రయోజనాల పైన కేంద్రాన్ని ప్రశ్నించి అనేక సమస్యలను పరిష్కరించారని చెప్పారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, పెండింగ్ ప్రాజెక్టులు, రైల్వే ప్రాజెక్టులు, విభజన సమస్యల పైన గళమెత్తి రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాడనని చెప్పారు ఈ జిల్లా రైతు బిడ్డ అయిన నామ నిత్యం జిల్లా ప్రజలతో ఉంటూ వారికి అండగా ఉండి వారితో మమేకమై ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకొని అండగా ఉంటాడు అని చెప్పారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలు హామీలతో ప్రజల వంచించిన



కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికల్లో ఘోర పరాజయం చవి చూడటం ఖాయమని తేలిపోయిందనని తాత మధు స్పష్టం చేశారు. టిఆర్ఎస్ కి ఓటు వేసిన ఖమ్మం జిల్లా ఓటర్ల అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు నామ పేర్కొన్నారు.అలాగే టిఆర్ఎస్ విజయం కోసం మొదటి నుంచి చివరి వరకు రేయింబవళ్ళ తనకు అండగా నిలిచి క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై పని చేసిన జిల్లా, మండల, గ్రామ, బూత్ స్థాయి నాయకులకు, కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు, ధన్యవాదాలుతెలియజేస్తున్నానని తాత మధు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం రూరల్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బెల్లం వేణు, తిరుమలాయపాలెం సొసైటీ వైస్ చైర్మన్ చామకూరి రాజు, టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కొండ బాల వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ పులిగుజ్జు వెంకటేశ్వర్లు, తాతా రవీందర్, పరికపల్లి చంద్రశేఖర్, పసలాది ముత్తయ్య, చామకూరి శేఖర్, పులు గుజ్జు మహేష్, జక్కుల సురేష్, నాతి సత్యనారాయణ, దూదిమెట్ల శ్రీనివాస్, చామకూరి శరత్, చామకూరి కిరణ్, పూజ నరసింహారావు, మడి కంటి కృష్ణ, పులు గుజ్జు శ్రీను, పోలె బోయిన ఏడుకొండలు, ఉబ్బని కార్తిక్, పెరమాలపల్లి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్షన్ కేంద్రం వద్ద ఇరువర్గాల ఘర్షణ

**తిరుమలాయపాలెం, మే 13, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండల పరిధిలోని మేడిద పల్లి గ్రామం లో పార్లమెంట్ ఎలక్షన్ల కేంద్రాల వద్ద కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీ ఇరువు వర్గాల మధ్య జరిగిన ఘర్షణలో గాయాలు అయిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చంద్రారెడ్డి, వరిగడ్డి సాగర్, జయపాల్ రెడ్డి, షేక్ మహమ్మద్ భాష, వరుణ్, అనిల్ రెడ్డి,



వీరికి తీవ్ర గాయాలు అయ్యాయి ఇట్టి విషయమే పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు చావా శివరామకృష్ణ కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి వారికి మెరుగైన వైద్యం అందించడం జరిగింది ఈ ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖను చావా శివరామకృష్ణ కోరడం జరిగింది.

# ఖమ్మం పార్లమెంట్ పరిధిలో పోలింగ్ ప్రశాంతం 75 శాతం పైగా పోలింగ్

ఖమ్మం పార్లమెంట్ పరిధిలో పోలింగ్ ప్రశాంతం 75 శాతం పైగా పోలింగ్












**ఖమ్మం ప్రతినిధి మే 13 ప్రజా జ్యోతి :** పకడ్బందీ ఏర్పాట్ల మధ్య ఓటు హక్కు వినియోగించుకున్న ఓటర్లు అక్కడక్కడా మొరాయించిన ఈవీఎంలు తిరుమలాయపాలెం మండలం మేడిదేపల్లిలో ఇరు వర్గాల ఘర్షణ ముగ్గురికి గాయాలు పోలీసులు బందోబస్తు మధిరలో ఓటు హక్కు వినియోగించుకున్న డిప్యూటీ సీఎం భట్టి ఖమ్మంలో ఓటు హక్కు వినియోగించుకున్న తుమ్మల, ఎంపీలు వద్దిరాజు, నామ, మాజీ మంత్రి పువ్వాడ స్వగ్రామం నారాయణపురంలో ఓటు హక్కు వినియోగించుకున్న మంత్రి పొంగులేటి, బీజేపీ నేత సుధాకర్ రెడ్డి ఖమ్మం పార్లమెంట్ పరిధిలో ఈసాయంత్రం 6 గంటలకు జరిగిన పోలింగ్ చెదురు మదురు ఘటనలు మినహా ప్రశాంతంగా ముగిసింది  ఇంకా ఎంత శాతం పోలింగ్ జరిగింది అనేది అధికారిక లెక్కలు తెలియనప్పటికీ 75.19శాతం పైగా పోలైనట్లు సమాచారం అయితే ఇది ఇంకా పెరిగే అవకాశం ఉంది  మొత్తం 7 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఉన్న ఖమ్మం పార్లమెంట్, ఖమ్మంలో కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి, బీఆర్ యస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోదరావు ప్రధాన పోటీదార్లుగా ఉన్నారు పోలింగ్ సరళిని భట్టి కాంగ్రెస్, బీఆర్ యస్ అభ్యర్థుల మధ్య పోటీకి జరిగింది. బీజేపీ అభ్యర్థికి గణనీయమైన ఓట్లు పోలైనట్లు తెలుస్తుంది ఉదయం 7 గంటలకే పోలింగ్ ప్రారంభం కాగా కొన్ని చోట్ల ఈవీఎంలు మొరాయించాయి వెంటనే వాటిని సరిచేసి పోలింగ్ ప్రక్రియ ప్రారంభించారు జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి విపి గౌతమ్ కలెక్టర్ కార్యాలయం నుంచి వెబ్ కాస్టింగ్ ద్వారా ఎన్నికల సరళని పరిశీలకులతో కలిసి  పర్యవేక్షించారు. జిల్లాలో ఓటేసిన డిప్యూటీ సీఎం భట్టి ,మంత్రులు తుమ్మల, పొంగులేటి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు జిల్లా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు భట్టి తన సతీమణి నందిని, కుమారుడు సూర్య విక్రమాదిత్య లతో కలిసి మధిర సుందరయ్య నగర్ లో గల పోలింగ్ బూత్ లో ఓట్లు హక్కు వినియోగించుకున్నారు అనంతరం మీడియా తో మాట్లాడారు  ప్రజాస్వామ్యంలో ఓటు వినియోగించుకొని తమకు నచ్చిన పార్టీని ఎన్నుకోవాలని కోరారు .. రాష్ట్ర వ్యవసాయశాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం





నియోజకవర్గ పరిధిలోని గొల్లగూడెం పోలింగ్ స్టేషన్ లో ఓటు హక్కు వినియోగించుకున్నారు రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన ఓటు హక్కును సత్తుపల్లి నియోజకవర్గంలోని తన స్వగ్రామైన నారాయణపురం వినియోగించుకున్నారు జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ దంపతులు జిల్లా ఫారెస్ట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో క్యూలైన్లో నిలబడి తన ఓటు హక్కు వినియోగించుకున్నారు ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర దంపతులు, నామ నాగేశ్వరరావులు, ఎమ్మెల్సీ తాతా మధు, ఎమ్మెల్యేలు,కూనంనేని సాంబశివరావు  రాందాస్ నాయక్, డాక్టర్ మట్టా రాగమయి, జారే ఆదినారాయణ, కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, డాక్టర్ తెల్లం వెంకట్రావు, మాజీమంత్రి పువ్వాడ అజయ్ కుమార్ దంపతులు, పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి దంపతులు, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య దంపతులు, మాజీఎమ్మెల్సీలు బాలసాని లక్ష్మినారాయణ, పోట్ల నాగేశ్వరరావు ,గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, హౌసింగ్ చైర్మన్ మువ్వా విజయబాబు ,నగర మేయర్ పూనుకొల్లు నీరజ తదితర ప్రముఖులు ఓటు హక్కు వినియోగించుకున్నవారిలో ఉన్నారు.



